అసిస్టెంట్ ప్రొఫెసర్ల కార్యవర్గం ఎన్నిక

బాసర, ఫిబ్రవరి 16 : బాసర ఆర్జీయూకేటీలో పని చేస్తున్న 87 కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫేసర్ల నూతన కార్యవర్గ ఎన్నికలను శుక్రవారం ఎన్నికల అధికారి దేవరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా బత్తిని ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా స్వప్నిల్, ప్రధాన కార్యదర్శిగా డా. దత్తు, సంయుక్త కార్యదర్శిగా డా. అజయ్, కోశాధికారిగా డా. రాజేందర్, పీఆర్వోగా సనకుమార్‌ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.

ఆలయంలో చోరీ

ముధోల్, ఫిబ్రవరి 16 : ముధోల్‌లోని జతశంకర్ ఆలయంలో చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు. అర్ధరాత్రి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు హుండీని పగులగొట్టినట్లు వివరించారు. ఘటన స్థలాన్ని స్థానిక ఎస్ఐ సాయికిరణ్ పరిశీలించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఈ చోరీపై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం

కుభీర్, ఫిబ్రవరి 16 : కుభీర్‌లో గురువారం రాత్రి సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. జాంగాం కూడలిలోని ఓపెన్ స్థలంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు బ్యానర్ కట్టబోయిన గిరిజన యువకుడు అవినాశ్‌పై ఓ వర్గం వారు దాడికి పాల్పడ్డారని నాయకులు తెలిపారు. గాయపడ్డ అవినాశ్‌ను నిజామాబాద్ దవాఖానకు తరలించారు. కాగా దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని కోరుతూ గిరిజన నాయకులు, హిందూవాహిని, బీజేపీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సోముకు వినతి పత్రం అందజేశారు.

యువకుడి ఆత్మహత్య

కుంటాల, ఫిబ్రవరి 16 : మండలంలోని కల్లూర్‌లో పాలెపు దేవేందర్ (36) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దినసరి కూలీగా పనిచేస్తున్న ఆయన ఒక కూతురు జన్మించిన తర్వాత మనస్పర్థలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి మద్యానికి బానిసయ్యాడు. గురువారం రాత్రి వాగు వద్ద ఉన్న చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ హన్మండ్లు తెలిపారు.

ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 16 : టైలరింగ్, డ్రాయింగ్ కోర్సులకు సంబంధించిన పరీక్షల హాల్ టికెట్లు www bse. telan gana.gov.in వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 24 నుంచి 27 వరకు జరుగుతాయని హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఖానాపూర్ : ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

సమ్మె ప్రశాంతం

సారంగాపూర్ : సాయినగర్ ఎక్స్‌రోడ్ వద్ద ధర్నా చేస్తున్న ఆటోడ్రైవర్లు

ఖైంసా, ఫిబ్రవరి 16 : రైతులకు కనీస మద్దతు ధర, ఎంఎస్‌పీ చట్టం చేయాలని దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు బస్టాండ్ సమీపంలో మానవహారం నిర్వహించి ర్యాలీగా వెళ్లారు. నాయకులు మురళీమోహన్, విజయ, ఏఐటీయూసీ నాయకులు ముత్యం, దేవన్న, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి బాపట్ల లలిత డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు ఇంద్రమాల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. ఫర్జానా, విమల, శ్రీలత, దేవకి, గుణసుందరి, మమత, తదితరులు ఉన్నారు.

దేగాంలో..

భైంసాటౌన్, ఫిబ్రవరి 16 : మండలంలోని దేగాం వద్ద రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలు పరిష్కరించకుండా మోసం చేస్తున్నదని మండిపడ్డారు. రైతులకు రుణాలు మాఫీ చేయాలని, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు జే రాజు, రాంచందర్ రెడ్డి, ప్రేంనాథ్ రెడ్డి, లక్ష్మణ్, మహేందర్, గంగాధర్, రామకృష్ణ, ముత్తన్న, శంకర్, రాజేశ్వర్ ఉన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, ఫిబ్రవరి 16 : ఖానాపూర్‌లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తా నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపై నిరసన తెలిపారు. నాయకులు నర్సయ్య, గంగాదర్, రాజేశ్వర్, పారిశుద్ధ పాల్గొన్నారు.

తానూర్‌లో..

తానూర్, ఫిబ్రవరి 16 : తహసీల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు సరిత మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలన్నారు. కార్యదర్శి ముత్తవ్వ పాల్గొన్నారు.

దస్తురాబాద్ : ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, నాయకులు

కుంటాల : రోడ్డు మీద కూర్చొని రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, ఫిబ్రవరి 16 : రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ధర్నా చేపట్టారు. సమాన పని సమాన వేతనాన్ని ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూరి తిరుపతి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, ఫిబ్రవరి 16 : తహసీల్ కార్యాలయం ఎదుట కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని మండిపడ్డారు. గౌతమ్, బధర్ శివాజీ, మసూద్, కొండిబ పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 16 : నిర్మల్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు పన్నుతున్నదని నాయకులు దుర్గం నూతన్‌కుమార్ పేర్కొన్నారు. నాయకులు తిరుపతి, హరిత, ఫసియొద్దీన్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

కడెంలో..

కడెం, ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుంచి బ్యాంకు వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. నిర్మల్–మంచిర్యాల ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు, రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల సమ్మె

సారంగాపూర్, ఫిబ్రవరి 16 : మండలంలోని సాయినగర్ ఎక్స్‌రోడ్ వద్ద మండల ఆటో డ్రైవర్లు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా నిర్మల్–స్వర్ణ దహదారిపై కొద్దిసేపు ఆందోళన చేపట్టి వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి ఆటోడ్రైవర్లకు తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటోల డ్రైవర్లు సట్ల చిన్నయ్య, బోసాని భోజన్న, సైదు, సంతోష్, మహిపాల్ మహేశ్, అక్రం, లక్ష్మణ్, శేఖర్, రామరావు, శంషీర్, హైమద్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లోల జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న నాయకులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 16 : మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, సీనియర్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు మారు గొండ రాము మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్ల పాటు మంత్రిగా పని చేసి ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, సీనియర్ నాయకులు ముడుసు సత్యనారాయణ, కౌన్సిలర్లు బిట్లింగ్ నవీన్, ఎస్పీ రాజు, నాయకులు శ్రీనివాస్, గొను గోపుల నర్సయ్య తదితరులున్నారు.

సోన్‌లో..

సోన్, ఫిబ్రవరి 16 : మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల కన్వీనర్ మోహినొద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేశారు. అనంతరం పేద వారికి పండ్లను పంపిణీ చేశారు. మాజీ వార్డు సభ్యులు స్వామి ముత్తన్న, శ్రీధర్, రాహుల్, అనిల్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

నర్సాపూర్ (జి) : రథ సప్తమి వేడుకల్లో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు

ఖైంసా, ఫిబ్రవరి 16 : పట్టణంలో సరస్వతి శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాలలో శుక్రవారం రథ సప్తమి వేడుకలు నిర్వహించారు. జనార్ధన్, గోపాలకిషన్, శ్రీధర్, నూకల సురేశ్, సుదర్శన్, కాశీనాథ్, లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ ఉన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, ఫిబ్రవరి 16 : ముధోల్‌లోని రబీంద్ర ఉన్నత పాఠశాల, సరస్వతీ శిశు మందిర్, అక్షర పాఠశాలలో రథసప్తమి వేడుకలను నిర్వహించారు. ముందుగా సూర్య భగవానుడి చిత్రపటానికి పూజలు నిర్వహించి జ్యోతిని వెలిగించారు.

నర్సాపూర్(జి)లో..

నర్సాపూర్(జి), ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలో పెద్ద హనుమాన్ మందిరంలో రథసప్తమి వేడుకలను ప్రారంభించారు..ఆదిదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ చిన్న రామయ్య, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు కొండ్ర రమేశ్, ప్యాట్ల రాజారెడ్డి, గంగారాం పాల్గొన్నారు.

ప్రతి మొక్కనూ సంరక్షించాలి

సోన్ నర్సరీని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో గోవింద్

సోన్, ఫిబ్రవరి 16 : ప్రతి మొక్కను సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో గోవింద్ పేర్కొన్నారు. శుక్రవారం సోన్‌లోని నర్సరీని పరిశీలించారు. నర్సరీలో ఏయే రకాల మొక్కలు పెంచుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా ప్రతి మొక్క బతికేలా చూడాలన్నారు. ఎంపీడీవో సురేశ్, ఏపీవో మంజుల, కార్యదర్శులు, తదితరులున్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

మామడ, ఫిబ్రవరి 16 : నర్సరీల్లో మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని ఎంపీడీవో సుశీల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాయిద్‌పెల్లి, రాశిమెట్ల, తోటిగూడ, అరెపెల్లి, బూరుగుపెల్లి, వాస్తాపూర్, తాండ్ర గ్రామ పంచాయతీ నర్సరీలను ఆయన పరిశీలించారు. వేసవి కాలం ప్రారంభమైందని, మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలన్నారు. ఈజీఎస్ ఏపీవో శివాజీ, పంచాయతీ కార్యదర్శులు శివ, హరీశ్, దిలీప్, మురళి, శ్రావణి, శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 16 : విద్యార్థులు శాస్త్రవేత్తగా ఎదగాలని అసోసియేట్ ప్రొఫె సర్ డాక్టర్ వెల్మల మధు పేర్కొన్నారు. శుక్రవారం నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్‌డీఎన్ఏ సాంకేతికత అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రపంచంలో జీవ సాంకేతికత శాస్త్రం సమాజానికి చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ భీంరావు, ఎస్ పవన్ కుమార్, నరేందర్, అరుణ్ కుమార్, ఎల్మల రంజిత్, పీజీ రెడ్డి తదితరులున్నారు.

భవన నిర్మాణం నిలిపివేయాలి

పెంబి, ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి 278 సర్వే నంబర్‌లో కొందరు అక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నారని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ 317 సర్వే నంబర్‌కు బదులు 278 సర్వే నంబర్‌లో అనుమతి లేకుండా అక్రమంగా వాణిజ్య భవన నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంపీడీవోకు సన్మానం

తానూర్, ఫిబ్రవరి 16 : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన మోహన్‌సింగ్‌ను సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు తాడేవార్ విఠల్, నంద్‌గావ్ మాజీ సర్పంచ్ అబ్దుల్‌గనీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 16 : ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై వెళ్లిన శేఖర్‌ను శుక్రవారం ఎంపీపీ అడ్వాల పద్మ ఆధ్వర్యంలో సన్మానించారు. ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీటీసీ తిప్పని రాజేశ్వర్, నాయకులు అడ్వాల రమేశ్, బుర్రి భూమేశ్, సురేశ్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కడెం, ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం చేపల పెంపకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీఐఐ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంతోష్, తహసీల్దార్ సుజాత, ఏఎస్ఐ దేవు నాయక్, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ అశోక్, ఏపీఎం రాజా రావు, ఏపీవో జయదేవ్, ట్రైనర్ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ

దస్తురాబాద్, ఫిబ్రవరి 16 : నూతన ఎస్ఐగా ఎస్ఐ ఎండీ యాసీర్ ఆర్ఫాత్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ బీప్రభాకర్ రెడ్డి ఎస్‌బీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. కాగా దిలావర్ పూర్ ఎస్ఐగా పని చేస్తున్న ఎస్ఐ ఎండీ యాసీర్ ఆర్ఫాత్ బదిలీపై ఇక్కడి వచ్చారు. ఎస్ఐకి సిబ్బంది స్వాగతం పలికారు.

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

ఖానాపూర్ : నూతన తహసీల్దార్‌ను సన్మానిస్తున్న కార్యాలయ అధికారులు, సిబ్బంది

సోన్, ఫిబ్రవరి 16 : తహసీల్దార్‌గా మల్లేశ్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన శివరాజ్ ఖానాపూర్‌కు బదిలీ కాగా.. నిర్మల్ అర్బన్ తహసీల్దార్‌గా పని చేసిన మల్లేశ్‌ను సోన్‌కు కేటాయించడంతో ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌ను సిబ్బంది సన్మానించారు. నూతనంగా వచ్చిన తహసీల్దార్ మల్లేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 16 : ఖానాపూర్ నూతన తహసీల్దార్‌గా మామిడి శివరాజ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన పరిమాళ్ భౌమిక్ నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా సోన్ తహసీల్దార్ శివరాజ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. పరిమాళ్ భౌమిక్‌ను కార్యాలయ సిబ్బంది సన్మానించారు. నూతన తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. డీటీ మంజుల, ఆర్ఐ రాజేశ్వర్, సర్వేయర్ కిషన్, వెంకటేశ్వర్‌రావు, సదాశివ్, విజయ్, భూలక్ష్మి, నర్సయ్య, సహనాజ్, లక్ష్మీ, ఆరవింద తదితరులున్నారు.

కుభీర్‌లో ఎంపీడీవో..

కుభీర్, ఫిబ్రవరి 16 : ఎంపీడీవో ఎం శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ నుంచి ఇక్కడికి వచ్చారు. ఇంతవరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా కొనసాగిన లింబాద్రి మామడ సూపరింటెండెంట్‌గా వెళ్లారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 16 : మండలంలోని వడ్యాల్ గ్రామంలోని రేణుక మాత ఆలయ ఆరవ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల 27వ తేదీ వరకు ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం పెద్ద గౌడ్ ఇంటివద్ద గడపావన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల గౌడ సంఘ సభ్యులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒక సారి ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో గౌడ సంఘం సభ్యులు నారాగౌడ్, రాజేశ్వర్ గౌడ్, అంజాగౌడ్, వేణుగౌడ్, రాజగౌడ్, లింబాగౌడ్, రవీందర్ గౌడ్, నర్సాగౌడ్, హనుమ గౌడ్, నవీన్‌గౌడ్, సురేశ్ గౌడ్ పాల్గొన్నారు.

వివరాల నమోదును పూర్తి చేయాలి

వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ కెశెట్టి శ్రీనివాస్

దస్తురాబాద్, ఫిబ్రవరి 16 : గృహజ్యోతి పథకంలో భాగంగా ఉచిత 200 యూనిట్ల కోసం మండలంలో వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను,సిబ్బందిని ఏడీఏ కెశెట్టి శ్రీనివాస్ ఆదేశించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు. కాగా వివరాల నమోదును ఏడీఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలోని 90 శాతం వివరాల నమోదు పూర్తి అయినట్లు, నేడు వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ నాగరాజు, సిబ్బంది చంద్రహాస్, ప్రేమ్, సదానందం, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

భైంసా : మార్కులను పరిశీలిస్తున్న అధికారులు

భైంసా, ఫిబ్రవరి 16 : భైంసాలోని సర్వేశ్వర, మేధా పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను జిల్లా మానిటరింగ్ అధికారులు పరిశీలించారు. అన్ని సబ్జెక్టుల వారీగా మూల్యాంకనం మార్కులను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు ఆయా విషయాల వారీగా ప్రశ్నలడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విశ్వ నాథప్ప, భాజారెడ్డి, ఎస్ ప్రసాద్, నారాయణ, మల్లి కార్జున్, గంగామోహన్ ఉన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 16 : పదో తరగతి అంతర్గత మార్కులను శుక్రవారం మండల నోడల్ అధికారి అశోక్‌వర్మ పరిశీలించారు. పార్‌పెల్లి, మల్లాపూర్, లక్ష్మణచాంద ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను పరిశీలించారు. పరిశీలన బృందం సభ్యులు ఈశ్వర్ సంజయ్, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, ఫిబ్రవరి 16 : ముధోల్‌లోని రబీంద్ర ఉన్నత పాఠశాల, సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఇంటర్నల్ మార్కులను పరిశీలన బృందం పరిశీలించారు. వెరిఫికేషన్ సర్టిఫికెట్‌ను ప్రిన్సిపాల్ సాయినాథ్, ప్రధానాచార్యులు సారథి రాజు, సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్‌కు సభ్యులు అందించారు.

ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న ఐలమ్మ మనుమడు రామచంద్రయ్య

చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

లోకేశ్వరం, ఫిబ్రవరి 16 : లోకేశ్వరంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఐలమ్మ మనుమడు రామచంద్రయ్య బసవరాజ్ శంకర్, రజక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ సుంకెట పోశెట్టి ప్రతిష్ఠించారు. మాజీ సర్పంచ్ మెండే శ్రీధర్, కపిల్, రాంచందర్ రావు, ఎంపీటీసీ జయ సాగర్ రావు, భోజన్న, హరీశ్, లింగన్న, సురేశ్, గంగాధర్, రాజు, భూమన్న, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలి

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 16 : ఒకటి నుంచి 19 ఏండ్ల పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలని జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాంనగర్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాత వైద్యాధికారి కార్యాలయంలో ఫిబ్రవరి 20 జాతీయ నులిపురుగు నిర్మూలన దినం పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో అల్బెండాజోల్ మాత్రలు వేయాలన్నారు. ఆరోజు వేయని వారికి ఈ నెల 27 న మాత్రలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. శ్వేత, ఆరోగ్య పర్యవేక్షకులు మతిన్, రమణ, రాములు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సాహిత్య సమ్మేళనానికి ఎంపిక

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 16 : భారతీయ భాషల సాహిత్య సమ్మేళనానికి నిర్మల్ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు, కవి, రచయిత వెంకట్ ఎంపికయ్యారు. ఈ నెల 17, 18, 19 తేదీల్లో మహారాష్ట్రలోని పూణే జిల్లాలో జరిగే జాతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనం, భారతీయ భాషల సమ్మేళనానికి హాజరుకానున్నారు.

పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వద్దు

దస్తురాబాద్,ఫిబ్రవరి 16 : పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వహించవద్దని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో కే రమేశ్ సూచించారు. ఎర్రగుంట, మున్యాల తండా, మున్యాల గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. నర్సరీలను, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్నందున మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. ఎంపీవో అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఇబ్రహీం, శివకృష్ణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 16 : సూర్జాపూర్, మేడంపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎంపీటీసీ జంగిలి సరిత, మాజీ సర్పంచ్ గూగ